

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

ఎన్టీఆర్ కృష్ణా

శుక్రవారం 21 నవంబర్ 2025 పేజీలు 8




రైతుబజారుల నిర్వహణలో..

# పారదర్శకతను పాటించాలి

- రైతుబజార్లలో అవకతవకల ఆనవాళ్లు కనిపిస్తే కఠిన చర్యలు
- రైతుబజార్లలో ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని పూర్తిగా నిషేందించాలి..
- రైతుబజార్లలో ప్రత్యేక జూట్ క్లాత్ సంచుల స్టాలు ఏర్పాటు చేయండి..
- జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** రైతుబజారుల నిర్వహణలో పారదర్శకతను పాటిస్తూ ఎలాంటి అవకతవకలకు తావులేకుండా వినియోగదారులకు సేవలందించాలని రైతు బజార్లలో పాస్టిక్ సంచుల వాడకాన్ని పూర్తిగా నిషేందించేలా చర్యలు తీసుకోవాలని జూట్ క్లాత్ సంచుల అమ్మకాలకు ప్రత్యేక స్టాల్స్ను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతు బజార్ల నిర్వహణ పరిశీలనలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పటమట హైస్కూల్ రోడ్డులో గల రైతు బజార్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కూరగాయల విక్రయ స్టాళ్లను ధరల పట్టికలను అమ్మకాలు నిర్వహిస్తున్న రైతుల గుర్తింపు కార్డులను కలెక్టర్ నిశితంగా పరిశీలించి వినియోగదారులతో మాట్లాడి రైతు బజారు నిర్వహణపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైతు బజార్ల ద్వారా వినియోగదారులకు నాణ్యమైన కూరగాయలను నిర్దేశ రేట్ల ప్రకారం అందించాలన్నారు. కూరగాయల రేట్లకు సంబంధించిన బోర్డులు వినియోగదారులకు కనిపించేలా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అమ్మకం దారులు వినియోగదారులతో మర్యాదపూర్వకంగా మిగతా 2లో...



# మంత్రి నాదెండ్ల చొరవతో..

## రైతు సమస్య పరిష్కారం

- ధాన్యం కొనుగోలు సమస్యతో రైతు ఇక్కట్లు
- సమాచారం అందిన వెంటనే మంత్రి ఎంట్రీ....
- కదిలిన యంత్రాంగం...ఒక్క రోజులో సమస్య పరిష్కారం
- ఆశ్చర్యం, ఆనందంలో రైతాంగం

**పామర్రు మేజర్ న్యూస్ :** రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రైతు సమస్యల పరిష్కారంపై తనదైన ముద్ర వేశారు. మంత్రి తీసుకున్న చొరవకు యావత్ గ్రామం మొత్తం ఆశ్చర్యంలో తలమునకలైందంటే అతిశయోక్తి కాదు. కృష్ణాజిల్లా, మొవ్వమండలం, భట్లపెనుమర్రు గ్రామంలో ఒక చిన్న రైతు తాను పండించిన ధాన్యం అమ్ముకునే ప్రక్రియలో అధికారుల సహాయసహకారాలు మిగతా 2లో



# వారం రోజుల్లో నివేదిక ఇవ్వండి

- ఆశ్రమ పాఠశాల నిధుల స్వాహాపై మంత్రుల ఆగ్రహం
- డీఈవో, ఏపీసీలకు మంత్రి పార్థసారథి సూచన
- నిధుల స్వాహా పై విజిలెన్స్ విచారణకు జిల్లా ఇన్చార్జి మంత్రి సుభాష్ ఆదేశం

వివరాలు 2లో...




# ఆధునిక ఆక్వా సాగుతో రైతులకు ప్రయోజనకరం





హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్ : ఆక్వారంగంలో అత్యాధునిక సాంకేతిక సహకారంతో కూడిన ఆధునిక పద్ధతులతో సాగు చేయడం వల్ల రైతులకు ప్రయోజనం చేకూరుతుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలోని అక్వా ఎక్స్ఛేంజ్ అగ్రిటెక్ ప్రై లిమిటెడ్లో ఆక్వారంగంలో వినియోగించే సాంకేతికతను, పరికరాలను వాటి వినియోగాన్ని గురువారం పరిశీలించారు. రాష్ట్రవ్యాప్తంగా అక్వాసాగులో ఆధునిక పద్ధతులపై నం దివాడ మండలంలోని చిన్న, సన్నకారు రైతులకు నిర్వహించే శిక్షణా కార్యక్రమానికి ముందస్తు పరిశీలనగా ఆక్వానెక్ను సందర్శిచడం జరిగిందన్నారు. అక్వాసాగులో వినియోగించే అత్యాధునిక సాంకేతిక పరికరాలు వాటి వినియోగం వల్ల రైతుకు కలిగే లాభాల గురించి ఎండీ కొసరాజు పవన్ కృష్ణ వివరించారు.ఆధునిక అక్వాసాగులో ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ అఫ్ ట్రేసబిలిటీ పేరుతో రైతులకు శిక్షణ, అవగాహన కల్పించనున్నట్లు ఆయన వివరించారు. త్వరలోనే నందివాడ మండలంలోని ఆరు గ్రామాల్లో శిక్షణా కార్యక్రమం కలెక్టర్, చీఫ్ సెక్రటరీ, ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మొదలుపెట్టి ఇతర గ్రామాలకు విస్తరించనున్నట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. ఈ అవకాశాన్ని అక్వా రైతులందరూ సద్వినియోగం చేసుకుని ఆర్థికప్రగతి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో అక్వా నిపుణులు కిరణ్, హేమసుందర్, కరీం, గుడివాడ జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు పంద్రాజు సాంబశివరావు, చేకూరు జగన్ మోహన్ రావు, అరికెపూడి శ్రీనివాస్, యార్లగడ్డ రవి, పలువురు ఆక్వా నిపుణులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

మొవ్వ మేజర్ న్యూస్ : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ఎంపీపీ కె.ఇందిర పేర్కొన్నారు. కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో మొవ్వ శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు రోజైన గురువారం గ్రామ సర్పంచ్ టీ. పూర్ణచంద్రరావు అధ్యక్షతన జరిగిన ముగింపు సభలో ఎంపీపీ కే ఇందిరా ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సంద ర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రాథమిక విద్యా స్థాయి నుంచే గ్రంథాలయాలకు వెళ్లి పుస్తక పఠనం అలవర్చుకోవాలని తద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని ఎంపీపీ ఇందిరా విద్యార్థులకు సూచించారు. అనంతరం గత వారం రోజుల నుంచి వివిధ అంశాల్లో నిర్వహించిన పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు వి పరిశుద్ధ రాజు, ఎంఇఓ కే శ్రీలక్ష్మి, ఎస్ఎంకె జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమా శ్రీ, ఆర్ ఐ విజయదుర్గా, గ్రంథాలయాధికారి టి. కృష్ణకుమారి, పలువురు గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బొడ్డపాడులో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

తోట్లవల్లూరు మేజర్ న్యూస్ : మం డల పరిధిలోని బొడ్డపాడు గ్రామంలో రైతు సేవ కేంద్రం వద్ద ధాన్యం కొను గోలు కేంద్రాన్ని గురువారం ప్రారం భించారు. గ్రామ సర్పంచ్, ఆంధ్రప్ర దేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి మూడే శివశంకరరావు ఈ కార్యక్రమంలో పాల్గొని రైతులతో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభింప చేశారు. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు గిట్టుబాటు ధర అందించడంతోపాటు సకాలంలో ధాన్యం కొనుగోలు చేసి నగదు జమ చేస్తున్నారని పేర్కొన్నారు. రైతులు కూడా ఎంతో సంతృప్తిగా ఉన్నారని అన్నారు. రైతులకు ఎటువంటి సమస్యలు ఉన్నా వెంటనే సంబంధిత అధికారులను కలసి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ కె.శివశంకర్, మరీదు నాగేశ్వరావు, పి.వసంత కుమార్, శరణం కాశీ విశ్వేశ్వర రావు, మార్గం శ్రీరామ్మూర్తి, డీ.సీ.ఎం.ఎస్ నాగార్జున, విఆర్వో నాగేశ్వరరావు, ధర్మారావు, తిరుపతయ్య, దొడ్డి కోటేశ్వరావు, గుర్రాల వెంకటేశ్వరావు, మూడే వీర్రాజు, సుధీర్, మల్లికార్జున రావు, ఎంపీఈఓ కుమార్, వివిఎ బెన్నీ, జ్యోతి, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అవనిగడ్డలో ఉదయం 7- 10 మధ్య విద్యుత్ అంతరాయం

అవనిగడ్డ మేజర్ న్యూస్: అవనిగడ్డ మండలం లోని పలు ప్రాంతాలలో శుక్రవారం విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఉయ్యూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బివి సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. 132/33కేవీ అవనిగడ్డ సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ లో భాగంగా నాగాయలంక రోడ్ లో గల కొత్త సబ్ స్టేషన్ పరిధిలోని కొత్త సబ్ స్టేషన్, అవనిగడ్డ గ్రామంలోని 2,3,4,5,6,7,8,9, వ వార్డులలో, బందలాయిచెరువు, ఎడ్లంక, గుడివాక వారి పాలెం, వేకనూరు, తుంగల వారి పాలెం, కొత్తపేట, రామకోటి పురం, తిప్పపాలెం గ్రామములలో ఉదయం 07:00 గంటల నుంచి 10:00 గంట వరకు గృహాలకు, వ్యవసాయ సర్వీసులకు విద్యుత్ సరఫరాకు అంతరాయము కలుగును. కావున విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించాలని విద్యుత్ అధికారులు కోరారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి



ఏ.కొండూరు, మేజర్ న్యూస్ : దివ్యాంగ విద్యార్థులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఐఇ కోఆర్డినేటర్ నారాయణ అన్నారు. మండలంలోని ఖమ్మంపాడు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరువూరు నియోజకవర్గంలోని గంపలగూడెం, తిరువూరు, విస్సన్నపేట, ఏ కొండూరు మండలాల ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఈ శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. నియోజకవర్గస్థాయిలో 150 మంది విద్యార్థులు హాజరు గాక వీ రిలో 80 మంది విద్యార్థులకు మాత్రమే ఉచిత ఉపకరణాల పంపిణీకి ఎంపిక చేసినట్లు తెలిపారు. మిగిలినవారికి యూ డి ఐ డి సర్టిఫికెట్ లేని కారణంగా తిరస్కరించినట్లు తెలిపారు. ఎంపిక కాబడిన పిల్లలకు ఉచిత ఉపకరణాలను నెల రోజుల్లో ప్రజాప్రతినిధులు, అధికారుల చేత పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ప్రభుత్వం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఎస్కార్ట్ అలివెన్స్, ట్రావెల్ అలవెన్స్ పాఠశాలకు రాని పిల్లలకు ఇంటి వద్దనే విద్య లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి వారం భవిత సెంటర్లో ప్రత్యేక అవసరాలు, శారీరక వైకల్యం కలిగిన పిల్లలకు ఫిజియో థెరపీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను బరువుతో కాకుండా బాధ్యతగా ఉంటే ప్రభుత్వం మరెన్నో పథకాలు ఇస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహిత విద్యా సమన్వయకర్త నారాయణ, ఎంఈఓ 2 కేశవరావు, హెచ్ఎం ఆదిశేషు, 4 మండలాల ప్రత్యేక ఉపాధ్యాయులు, సిఆర్పిలు విద్యార్థుల తల్లిదండ్రులకు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



జి.కొండూరు మేజర్ న్యూస్ : మైలవరం శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గ్రంథాలయ అధ్యక్షురాలు కోయ సుధ అధ్యక్షతన ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిధులు ప్రవాస భారతీయులు, పుస్తక రచయిత ( ఎన్ ఆర్. ఐ.) శ్రీ పద్మ పాల్గొన్నారు.. ఎల్ బి ఆర్ సి. గ్రంథ పాలకుడు టి. సాంబశివరావు టీ వెంకటేశ్వరరావు ( విశ్రాంతి ఉపాధ్యాయులు ) పాల్గొన్నారు ఈ కార్యక్రమం నవంబరు 14 నుండి 20 వరకు వారం రోజులపాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, మహిళలకు, విద్యా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ముగింపు సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసి మెరిట్ సర్టిఫికెట్లు అందజేయడం ఎన్ జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ పద్మ మాట్లాడుతూ గ్రంథాలయాలలో అనేక రకాల పుస్తకాలు ఉన్నాయని,అలాగే ఎక్కడ ఉన్నా మాతృభాష మర్చిపోరాదని ఈ సందర్భంగా ఆమెరాసిన గ్రామ దేవత పుస్తకాన్ని గ్రంథాలయం కి అప్పగించారు కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, పాఠకులు,, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## డిజిఅరివు కార్యక్రమాన్ని ప్రారంభించిన సామ్‌సంగ్

విజయవాడ మేజర్ న్యూస్ : భారతదేశ అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, యునైటెడ్ నేషన్స్ గ్లోబల్ కాంపాక్ట్ నెట్‌వర్క్ ఇండియా (యూఎన్ జీసీఎన్ఐ) భాగస్వామ్యంతో, తమిళనాడులో డిజిటల్, సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, గణితం విద్యను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్న విద్యా కార్యక్రమం 'డిజిఅరివు – మెంటల్ స్టూడెంట్స్ ట్రాటెక్'ను ప్రారంభించింది. ఈ చొరవ ద్వారా, సామ్‌సంగ్ తమిళనాడులోని కాంచీపురం, రాణిపేట జిల్లాల్లోని 10 ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల మౌలిక సదుపాయాలను అప్‌గ్రేడ్ చేస్తుంది. స్టెమ్, డిజిటల్ అభ్యాసాన్ని ప్రారంభిస్తుంది. ఉపాధ్యాయులకు శిక్షణనిస్తూ, సమగ్ర విద్యార్థుల అభివృద్ధికి మద్దతు ఇస్తుంది. దీని ద్వారా 3,000 మందికి పైగా విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుంది. కొత్తూరుపురంలోని అన్నా సెంటెనరీ లైబ్రరీలో నిర్వహించిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తమిళనాడు ప్రభుత్వ పాఠశాల విద్య మంత్రి డాక్టర్ అన్బిల్ మహేష్ పొయ్యమొళి, కాంచీపురం, రాణిపేట జిల్లా కలెక్టర్లు హాజరయ్యారు.

## పోషకాలు తగ్గకుండా వీగన్ డైట్‌కు మారడం ఎలా?



విజయవాడ మేజర్ న్యూస్ : వీగన్‌గా మారడమంటే కేవలం జంతు ఉత్పత్తులను వదిలేయడం మాత్రమే కాదు. వైవిధ్యభరితమైన మొక్కల ఆధారిత ఆహారంతో ప్లేట్‌ను నింపుకోవడం. న్యూఢిల్లీలోని మ్యాక్స్ హెల్త్‌కేర్‌లో రీజినల్ హెడ్ ఆఫ్ డైటెటిక్స్ రితికా సమద్దార్, వీగన్‌గా మారాలనుకునే వారి కోసం కొన్ని చిట్కాలను సూచించారు. మీ ప్లేట్‌లో సగం రంగురంగుల పండ్లు, విభిన్న రకాల కూరగాయలతో నింపాలి. పావు వంతు పప్పుధాన్యాలు వంటి ఆరోగ్యకరమైన ప్రోటీన్లతో నింపాలి. మిగిలిన పావు వంతు బ్రౌన్ రైస్, గోధుమలు, చిరుధాన్యాలు వంటి ముడి ధాన్యాలతో నింపాలి. వీటికి తోడు గింజలు, ముఖ్యంగా కాలిఫోర్నియా బాదం వంటి ఆరోగ్యకరమైన కొవ్వులను జోడించుకుంటే మీ డైట్ సమతుల్యంగా, ఆరోగ్యకరంగా మారుతుంది. బాదంలో ప్రోటీన్, పీచుపదార్థం పుష్కలంగా ఉంటాయి. అంతేకాకుండా విటమిన్ ఇ, మెగ్నీషియం, ఫైబర్, పొటాషియం వంటి 15 రకాల అవసరమైన పోషకాలు ఇందులో లభిస్తాయి. రోజును గుప్పెడు కాలిఫోర్నియా బాదంతో ప్రారంభించడం ఆరోగ్యానికి మంచిదని ఆమె సూచిస్తున్నారు.

## ఆటో బోల్తా.. పదిమందికి గాయాలు - ఒకరి పరిస్థితి విషమం





పమిడిముక్కల మేజర్ న్యూస్ : డ్రైవర్ అజాగ్రత్తగా ఆటో నడిపిన కారణంగా బోల్తాపడి అందులో ప్రయాణిస్తున్న పదిమంది వ్యవసాయ కూలీలకు గాయాలైన సంఘటన మండల పరిధిలోని ముళ్ళపూడి గ్రామం వద్ద జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం బాపట్ల జిల్లా భట్టిప్రోలు గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు ఆటోలో ఉయ్యూరు మండలం ముదునూరు గ్రామానికి వరి కోతలకు వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. గురువారం ఉదయం మండల పరిధిలోని ముళ్ళపూడి గ్రామం వద్ద రోడ్డుపై వెళ్తున్న ఆటో సడన్‌గా అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పదిమందికి స్వల్ప గాయాలు కాగా ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందిన వెంటనే పమిడిముక్కల ఎస్సై బి.శ్రీను సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేశారు. గాయపడిన వారందరినీ108 అంబులెన్స్ వాహనంలో ఉయ్యూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని యలమర్రు గ్రామంలోని శాఖా గ్రంథాలయంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా గత వారం రోజులుగా నిర్వహించిన వివిధ పోటీల్లోని విజేతలకు అతిధుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. గ్రంథాలయాధికారి జె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ముగింపు వేడుకలలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ కె.ఎస్.ఎస్.కిషోర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈదర మధుమోహన్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్.లక్ష్మి, వల్లభనేని వెంకటరావు, రావి పూర్ణచంద్ర కామేశ్వరరావు, పి.ఎన్. సోమేశ్వరరావు తదితరులు పాల్గొని బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



**పామర్రు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పామర్రు గల శాఖ గ్రంథాలయంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ముగింపు సభలో గత వారం రోజులుగా నిర్వహించిన పోటీల్లోని విజేతలకు గ్రంథాలయాధికారి ఎం.ఝాన్సీ రాణి ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు. ఈ బహుమతి ప్రధానోత్సవ సభలో స్థానిక ప్రాథమిక బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.శ్రీలక్ష్మి, భవిత కేంద్రం ఉపాధ్యాయులు కె. మరియన్న, పలువురు గ్రామస్తులు, వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

## బాలిక ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** కొండపల్లి బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచినట్లు ప్రధానోపాధ్యాయురాలు బి.హేమలత గురువారం తెలిపారు. గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన, వక్తృత్వ పోటీల్లో మండల స్థాయిలో గెలుపొందారు. వి హాసిని పదవ తరగతి వ్యాసరచన, షేక్ షాహిదా పదవ తరగతి వక్తృత్వ, షేక్ జాకీయా సుల్తానా 9వ తరగతి చిత్రలేఖన, కే కావ్య శ్రీ ఏడవ తరగతి వక్తృత్వ పోటీల్లో ప్రతిభలు కనబరిచి గెలుపొందినట్లు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఎంఎల్ సుహాసిని, కే శారద, ఎస్ఎంసి చైర్మన్ షేక్ బాజీబి పలువురు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న హాస్పిటల్ సీజ్




**రెడ్డిగూడెం, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కొత్త నాగులూరు గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా హాస్పటల్ పెట్టి వైద్యం చేస్తున్నాడని ఉన్నత అధికారులకు తెలియడంతో, ఆర్ఎంపి వైద్యుడు, నడుపుతున్న బిందు హాస్పటల్ లో 7 బెడ్లు వరకు ఉన్నాయని, గుర్తించి నిబంధనలు విరుద్ధంగా వైద్య చేయడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాత్కాలికంగా హాస్పటల్ ను సీజ్ చేసినట్లు డాక్టర్ మణిబాబు తెలిపారు. మండలంలో ఆర్ఎంపీలు ఫస్ట్ ఎయిడ్ మాత్రమే చేయాలని. యాంటీబయాటిక్స్,ఐవి ఇంజక్షన్ ఇవ్వకూడదని నిబంధనలను అతి క్రమించి, వైద్యం చేస్తే ఉన్నత అధికారులు ఆదేశాల మేరకుచర్యలు తీసుకోవడం జరుగుతుందని. తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని మందులు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే ప్రభుత్వ హాస్పటల్ వచ్చి చికిత్స తీసుకోవాలని ఆయన కోరారు. చలి తీవ్రంగా ఉండటం వలన జలుబు దగ్గు జ్వరం లాంటి సీజనల్గా వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ప్రజలు దీనికి అప్రమత్తంగా ఉండి, రక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# గ్రంథాలయాలను పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ చేయాలి



**గన్నవరం, నవంబర్ 20, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాలు అన్నిటిని డిజిటలైజేషన్ చేసి గ్రంథాలయాల్లో నిక్షిప్తమైన విజ్ఞానాన్ని యువతకు అందుబాటులోకి తేవాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే వెంకట్రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం మధ్యాహ్నం గన్నవరం గ్రేడ్-1 గ్రంథాలయంలో జరిగిన గ్రంథాలయ వారోత్సవాల ముగింంపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ.. గ్రంథాలయాలను పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ చేయటం ద్వారా గ్రంథాలయాల్లోని విలువైన సంపదను భావి భారత పౌరులకు అందించగలుగుతామన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో గ్రంథాలయానికి వచ్చే పాఠకుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని దీని నివారించేందుకు డిజిటల్జైజేషన్ ఒక్కటే మార్గం అన్నారు. స్వతంత్ర ఉద్యమ కాలంలో ఉద్యమాల విశేషాలను ప్రజల చేరవేసి, వారిలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించేందుకు గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడేవన్నారు. 2000 సంవత్సరం వరకు గ్రంథాలయాలకు పాఠకుల ఆదరణ బాగుండేదని అనంతరం సాంకేతిక పరిజ్ఞాన ఉపందుకోవటంతో గ్రంథాలయాల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు అందరూ శాసనసభ ఆవరణలోని గ్రంథాలయానికి వెళ్లి సీనియర్ నాయకుల ప్రసంగాలను తెలుసుకోవాలని ఎన్.డి.ఏ ఎమ్మెల్యేల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించినట్లు యార్లగడ్డ తెలిపారు. గ్రంథాలయాలకు పూర్వవైభవం తెచ్చేందుకు మంత్రి నారా లోకేష్ తగు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ నర్రా సీతారామారావు, గన్నవరం ఇన్చార్జి సర్పంచ్ పాలడుగు నాని, మండల తెలుగుదేశం అధ్యక్షులు గూడపాటి తులసిమోహన్, ఎంపిటిసిలు పడమట రంగారావు, మద్దినేని వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు బోడపాటి రవి, జాస్తి విజయభూషణ్ కుమార్, మేడేపల్లి రమ, మోర్ల నాగబాబు, అన్నే హరికృష్ణ, గ్రంథాలయ అధికారి కే. నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాన్ని సందర్శించడం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోండి



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** ప్రతిరోజు గ్రంథాలయాన్ని సందర్శించడం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ సూచించారు. పమిడిముక్కల మండల పరిధిలోని మేడూరు శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని బాగా. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చిన్నతనంలో ప్రతిరోజు గ్రంథాలయానికి వెళ్లి రామాయణం, మహాభారతం, భాగవతం పుస్తకాలు చదివేవాడినని పాఠశాలలో చదివే పుస్తకాలు ఒక విధానం అయితే గ్రంథాలయంలో చదివే పుస్తకాలు విజ్ఞానాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రంథాలయంలో తమకు నచ్చిన పుస్తకాలను చదువుకోవడం ద్వారా ఎంతో విజ్ఞానాన్ని పెంపొందించుకుంటారని తెలిపారు. రానున్న కాలంలో ఎవరైతే ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చి చదువుకుంటారో వారికి 5,000 రూపాయలు అవార్డు ఇస్తానని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. ఈ అవార్డును గ్రామానికి చెందిన గుళ్ళపల్లి చిట్టిబాబు (జగన్మోహనరావు) పేరుతో అందిస్తానని తెలిపారు. గత వారం రోజులుగా నిర్వహిస్తున్న వివిధ పోటీల్లోని విజేతలకు వారోత్సవాల ముగింపు సందర్భంగా అతిధుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. గ్రంథ పాలకురాలు బొబ్బా లావణ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ముగింపు ఉత్సవ సభలో పిపిసిఎస్ అధ్యక్షులు గోపిశెట్టి మోహనరావు, నీటి సంఘం ఉపాధ్యక్షులు యలమంచి శ్రీరంగం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాసరావు, గుళ్ళపల్లి సురేష్ బాబు, సుంకర వెంకటేశ్వర స్వామి, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీవిద్యార్థులు, ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రంథపాఠకులు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి లావణ్య, గ్రామస్తులు గుమ్మడి గోపాలకృష్ణ ను ఘనంగా సత్కరించారు. అలాగే మండల పరిధిలోని పమిడిముక్కల, పెనుమత్స, అగినపర్రు, గురజాడ గ్రామాల్లోని శాఖా గ్రంథాలయాలలో కూడా వారోత్సవాలను ఘనంగా ముగించారు.

# గ్రంథాలయ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అందుకోవాలి

### తహసీల్దార్ శ్రీను నాయక్



**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** గ్రంథాలయ ఉద్యమ ఫలితంగా దేశ వ్యాప్తంగా ఏర్పడిన గ్రంథాలయాలను విద్యార్థులు, గ్రామస్థులు వినియోగించుకుని గ్రంథాలయ నిర్మాతల ఆశయాలను, స్ఫూర్తిని అందుకోవాలని పెదపారుపూడి మండల తహసిల్దార్ బి.శ్రీను నాయక్ కోరారు.

పెదపారుపూడి మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో గురువారం ముగిసిన 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యార్జన లో భాగంగా పాఠశాలలతో పాటు గ్రంథాలయాలను కూడా వినియోగించు కోవాలన్నారు. మండల విద్యాశాఖ అధికారి సురేష్ మాట్లాడుతూ పెరుగుతున్న సాంకేతికతను అందిపుచ్చుకుని మొబైల్స్ ద్వారా పాఠ్యాంశాలను అర్థం చేసుకోవచ్చున్నారు. ఎండిఓ జె.విమాదేవి మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారానే వ్యక్తిత్వ వికాసం అలవడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వంగా శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ సమీరా పంచాయతీ కార్యదర్శి ఈశ్వరి కుమారి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగమల్లేశ్వరరావు ఉపాధ్యాయుని వనజాక్షి తదితరులు మాట్లాడుతూ గ్రంథాలయాల ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు అలాగే ఈ గ్రంథాలయంలో పనిచేస్తున్న గ్రంథాలయాధికారి ఎం వి ఎస్ లక్ష్మి సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ప్రముఖ కవి రచయిత, విశ్రాంత బ్యాంకు మేనేజర్ వసుధ బసవేశ్వర రావు అధ్యక్షత వహించి నిర్వహించిన ఈ సభలో రిటైర్డ్ హెడ్ మాస్టారు దొంతనాల భాస్కరరావు, వార్డు మెంబర్ ఈశ్వరి కుమారి, పాఠకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు అతిథులు బహుమతులను, ప్రశంసా పత్రాలను అందించి అభినందనలు తెలిపారు.



## గ్రంథాలయాల్లోనే విజయానికి మార్గం

**గన్నవరం, మేజర్ న్యూస్ :** విద్యార్థినీ, విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందంజ వేయాలంటే గ్రంథాలయాల వినియోగం ఎంతో అవసరమని విశ్రాంత న్యాయమూర్తి పుల్లెల్లి జయబాబు అన్నారు. ముస్తాబాద్ శాఖ గ్రంథాలయంలో నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. చిన్నప్పటి నుంచి సెలవుదినాల్లో ఎక్కువ సమయం గ్రంథాలయంలోనే గడిపేవాడినని, తాను ఉన్నత స్థాయికి ఎదగడంలో గ్రంథాలయాల పాత్ర ఎంతో ఉన్నదని ఆయన వివరించారు. సర్పంచ్ వేమూరి రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజూ కనీసం అరగంటపాటు గ్రంథాలయానికి రావాలని సూ చించారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మేచినేని విజయ సారధి మాట్లాడుతూ దాదాపు 60 ఏళ్లుగా గ్రామంలో గ్రంథాలయం కొనసాగు తోందని, దాన్ని సద్వినియోగం చేసుకోవడం ప్రస్తుత యువత బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో జాహ్నవి స్కూల్ కరెస్పాండెంట్ శివపార్వతి, లైబ్రేరియన్ జ్యోతి కుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ వారోత్సవాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

# పంట కాలువలు, చెరువుల మరమ్మత్తులు చేపడుతున్నాం...

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పంట కాలువలు, చెరువుల మరమ్మతులకై జాతీయ ఉపాధి హామీ పథకం కింద చిత్తశుద్ధితో కృషి చేస్తామని, కూటమి ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తోందని కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ అన్నారు. కానూరు గ్రామంలో గోపు సత్యనారాయణ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 2026 – 27 ఆర్థిక సంవత్సరం జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేయవలసిన పనుల గూర్చి చర్చించారు. "గోపు" మాట్లాడుతూ 2026– 27 ఆర్థిక సంవత్సరంలో జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద గ్రామంలోని చెరువులు, పంట కాలువలు, పంట బోదేలు, కాలువ మరమ్మతులు చేపట్టాలని ఈ సభలో తీర్మానం చేసారన్నారు. గ్రామంలో జరగవలసిన అభివృద్ధి పనులపై చర్చించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా రెండు విడతల నగదు జమ గూర్చి స్థానిక రైతులతో మాట్లాడడం చాలా ఆనందదాయకంగా ఉందని "గోపు" అన్నారు. రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తినని, రైతు బిడ్డనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పడం పట్ల రైతులందరూ హర్షం వ్యక్తం చేశారన్నారు. సెక్రటరీ శ్రీహరి,



విఆర్ఓ సుబ్బయ్యదాస్, పి.రాము, బొమ్మిడి ఏడుకొండలు, గోపు వెంకట రమణ, బోలిశెట్టి నాని,టెక్నికల్ అసిస్టెంట్, బోట్ల రాజేష్, విజయ్ కుమార్, డ్వాక్రా బుక్కీపర్లు, ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు,, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సాగర్ కవాచ్.... పోలీసుల మాక్ డ్రిల్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మెరైన్ డిఐజి గోపీనాథ్ జెట్టి ఆదేశాల మేరకు గురువారం మచిలీపట్నంలో సాగర్ కవాచ్ మాక్ డ్రిల్ కార్యక్రమం నిర్వహించిన కృష్ణాజిల్లా పోలీసులు. సాగర్ కవచ్' అనేది భారతీయ తీర రక్షక దళం, ఇతర భద్రతా సంస్థలు నిర్వహించే ఒక వార్షిక సముద్ర భద్రతా విన్యాసం. సముద్ర ముప్పులను ఎదుర్కోవడానికి తీర ప్రాంత భద్రతా సంసిద్ధత. ఈ సందర్భంగా తీర ప్రాంతంలో తీవ్రవాదులకు అడ్డుకట్ట వేసేందుకు ప్రతి సంవత్సరం కృష్ణాజిల్లాలో మాక్ డ్రిల్ నిర్వహిస్తారు. మాక్ డ్రిల్ నిమిత్తం రాడార్ కేంద్రం, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ బెల్ కంపెనీ, రైల్వే స్టేషన్ పలు ప్రాంతాలలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. మాక్ డ్రిల్ నేపద్యంలో రాష్ట్రవ్యాప్తంగా 1030 కిలోమీటర్ల తీర ప్రాంతంలో 21 పోలీస్ స్టేషన్ల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మచిలీపట్నం మెరైన్ డిఎస్పి బాలిరెడ్డి సాగర్ కవాచ్ కార్యక్రమం రెండు రోజులు శుక్రవారం వరకు జరుగుతుందని తెలిపారు.

## ఆర్ కే సంస్థల నూతన వ్యాపారం ప్రారంభించిన వల్లల నవీన్ యాదవ్




**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఉప ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజవర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికైన వల్లల నవీన్ యాదవ్ చే జూబ్లీహిల్స్ లోని ఆర్కే గ్రూప్ ఆఫ్ హోటల్స్ మసూలిపట్నం, ఉగాది, మసోలియా కేఫ్, ఆర్కే గుడ్ టైమ్స్ మచిలీపట్నం ప్రారంభించారు. ఆర్కే సంస్థల అధినేత బండి రామకృష్ణ కుమారుడు బండి విజయ్ అతిథులకు సాధర స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం రాజు తదతరులు పాల్గొన్నారు.



### స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు

## శత జయంతి వేడుకలు

**నాగాయలంక నవంబర్ 20 మేజర్ న్యూస్ :** దివిసీమ రత్నం మండల వెంకటకృష్ణారావు శతజయంతి ఉత్సవాలలో భాగముగా ఈరోజు షిరిడి సాయిబాబా దేవస్థాన సమీపంలోని ఆ మహానుభావుడి విగ్రహానికి నాగాయలంక మండల గ్రామ వాస్తవ్యులు మండలి. వెంకట కృష్ణారావు అభిమానులు నివాళులర్పించి పూలమాల వేసి శ్రద్ధాంజిలి ఘటించారు. ఈ సందర్భంగా తెలుగు భాష కొరకు, ఎటువంటి ఆడంబర కార్యక్రమాలు లేకుండా ఎటువంటి పూలమాల లు మెడలో ధరించకుండా కాలినడకన దివి ప్రాంత ప్రజల కష్టాలను తెలుసుకొనుచు అనునిత్యం ప్రజలలో మమేకమై ఉండే, మహానుభావుడి కార్యక్రమాలు తెలియపరుస్తూ ఆయన ఆశయాలకి అనుగునము గా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని వారు చేసినటువంటి సేవా కార్యక్రమాలను కొనియాడినారు. ఈ కార్యక్రమానికి నాగాయలంక మండల డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ బండ్రెడ్డి వెంకట నాగ మల్లికార్జున్ రావు (చిన్నబాబు) మెండు. లక్ష్మణరావు బండ్రెడ్డి హరి మల్లికార్జున్ రేమాల.బాబురావు బావ దేవరపల్లి సర్పంచ్ మండలి ఉదయభాస్కర్ మర్రిపాలెం మాజీ సర్పంచ్ బండ్రెడ్డి బోసు నాగాయలంక మార్కెటింగ్ యార్ట్ సభ్యులు ఉప్పల.ప్రసాద్ తాడేపల్లి వెంకట పాపారావు తలశిల. రాఘవరావు తానంకి చంటి రేమాలవారిపాలెం ఉపసర్పంచ్ పేర్ల భీమేశ్వరరావు సబ్జా శివ నాగేశ్వరరావు సబ్మినేని మహేష్ నంగేగడ్డ వాస్తవ్యులు సనకా శేషు, దోవారి ప్రభాకర్ చందన సుబ్బారావు భోగాది. సతీష్ మాదివాడ అర్జున్ రావు తలశిల రామకృష్ణ (చౌదరి మాస్టర్ ) తల శిల.వెంకట నరసింహారావు తలశిల.శివశంకర్ షేక్ జానీ భారతీయ జనతా పార్టీ మండల ప్రెసిడెంట్ గుడివాడ శివాజీ బండ్రెడ్డి బోసు గుడివాడ శివరావు చెన్నగిరి లతా మోహన్ చిట్టా శ్రీనివాసరావు మహిళలు పెద్దలు మండలి వెంకట క్రిష్ణారావు అభిమాన సంఘం సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు.

# 26న భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయండి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈనెల 26వ తేదీ బుధవారం నగరంలో నిర్వహించ తలపెట్టిన భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని ఎస్సీ, ఎస్టీ, క్రిస్టియన్ మైనార్టీ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం స్థానిక లక్ష్మీ టాకీస్ సెంటర్లోని ఎన్ కన్వెన్షన్ హాల్లో ఈకార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ ఉదయం 9 గంటలకు భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక లక్ష్మీ టాకీస్ సెంటర్లోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరుగుతుందన్నారు. అక్కడి నుంచి ర్యాలీగా పరాసుపేట సెంటర్ సమీపంలోని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గాడెల్లి డేవిడ్ శామ్యూల్ స్థలంలో నూతనంగా ఏర్పాటు చేసిన దళిత భవన్‌ను ప్రారంభించడం జరుగుతుందన్నారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథుల ప్రసంగాలు జరుగుతాయని, ఆ తర్వాత ఎస్సీ, ఎస్టీ, క్రిస్టియన్ మైనార్టీ వర్గాలకు చెందిన వారంతా ఆత్మీయ విందును స్వీకరించడం జరుగుతుందన్నారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతదేశానికి అమూల్యమైన, ప్రపంచ దేశాలు కొనియాడబడుతున్న రాజ్యాంగాన్ని అందించిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను స్మరించు



కుంటూ ఈ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో దళిత జేఏసి జిల్లా అధ్యక్షుడు జక్కుల ఆనందబాబు (జానీ), అర్బన్ బ్యాంక్ వైస్‌చైర్మన్ వంపుగడవల చౌదరి, టిడిపి ఎస్సీ విభాగం నాయకుడు చిట్టూరి యువరాజు, కార్పొరేటర్ ఏకసిరి వెంకటేశ్వరరావు, కోఆప్షన్ సభ్యుడు బేతపూడి రవి, ఎస్సీ విభాగ నాయకులు భూపతి అంబేద్కర్, బూరగ రామారావు, గండ్రపు సీనయ్య మాస్టారు,ఉచ్చుల గణేష్, కే చంద్రశేఖర్, దోవారి శేఖర్, చీలి రవీంద్ర, వైయస్ రాజేశ్వరరావు, ఆనంద్, ఎస్టీ విభాగం నాయకుడు మద్దెల పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

## 100 మంది చిన్నారులకు 2డి ఎకో పరీక్షలు

### కృష్ణాజిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పి.యుగంధర్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం సర్వ జనాసుపత్రిలో గల డైక్ సెంటర్‌లో గురువారం ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ వారి సహకారంతో ఉచిత గుండె పరీక్ష 2డి ఎకో, పిల్లల కార్డియాలజిస్ట్ ఓపీ సేవలు నిర్వహించారు. నవజాత శిశువుల నుండి 18 సంవత్సరాల వయసు గలిగిన పిల్లలకు పుట్టుకతో వచ్చే కంజెనిటల్ హార్ట్ డిసీజ్ సి హెచ్ డి నిర్ధారణకు సుమారు 100 మంది చిన్నారులకు 2డి ఎకో పరీక్షలు నిర్వహించి, హృదయసంబంధిత వ్యాధి సమస్య ఉన్న పిల్లలను గుర్తించి, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని కృష్ణాజిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. యుగంధర్ పరిశీలించి, తల్లిదండ్రులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ నుండి డా.భరత్ సిధార్ధ్, ఎకో టెక్నీషియన్ పీ.కుమార్వేల్, సర్వజనాసుపత్రి సూపరిండెంట్ డా. ఆశాలత, ఆర్ ఎం ఓ డా. నిరంజన్,చిన్న పిల్లల వైద్య నిపుణులు డా. శివరామకృష్ణ, జిల్లా అర్బీఎస్కే కార్యక్రమ నిర్వహణాధికారి డా. హిమబిందు,దంత వైద్యులు డా. శ్రీజ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సహకారం అనేది గ్రామీణ భారత ఆర్థిక నిర్మాణానికి వెన్నెముక



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఘనంగా జాతీయ సహకార వారోత్సవాల ముగింపు కార్యక్రమం, మచిలీపట్నం కేడీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సహకార వారోత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి. నవంబర్ 14 నుంచి ప్రారంభమైన ఈ వారోత్సవాలు సహకార సమాఖ్యల ప్రాముఖ్యత, గ్రామీణ అభివృద్ధిలో సహకార రంగం పాత్రను ప్రజలకు చేరువ చేస్తూ విజయవంతంగా కొనసాగాయి.ముగింపు కార్యక్రమంలో చైర్మన్ నెట్టెం రఘురామ్ సహకార జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,సహకారం అనేది గ్రామీణ భారత ఆర్థిక నిర్మాణానికి వెన్నెముక. రైతులు, చిన్న వ్యాపారులు, మహిళా సంఘాలు, స్వయంసహాయక బృందాల అభివృద్ధికి సహకార బ్యాంకులు కీలక భూమిక పోషిస్తున్నాయి. మచిలీపట్నం కేడీసీసీ బ్యాంక్ గతంలో సాధించిన విజయాలే కాదు, భవిష్యత్తులో కూడా అత్యధిక బాధ్యతతో ప్రజలకు సేవలు అందించడానికి కట్టుబడి ఉంది, అని పేర్కొన్నారు. అలాగే,ఆయన సిబ్బంది సామాజిక సేవ కార్యక్రమాల్లో ముందుండి పనిచేస్తున్నారంటూ అభినందిస్తూ,ఈ రోజు నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం మన బ్యాంక్ యొక్క సామాజిక బాధ్యతను ప్రతిబింబించే గొప్ప ఉదాహరణ.రక్తదానం అనేది ప్రాణాలను కాపాడే మహత్తర సేవ" అని అన్నారు. అనంతరం ఆయన శిబిరాన్ని ప్రారంభించి సిబ్బందిని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ సీఈఓ ఏ. శ్యామ్ మనోహర్,డి సి ఓ చంద్రశేఖర్ రెడ్డి డిఆర్ ఫణి కుమార్ రంగబాబు జనరల్ మేనేజర్ పి.ఎల్. చంద్రశేఖర్, బ్యాంకు అధికారులు పెద్ద సంఖ్యలో సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదివారం మహా దివ్య పడిపూజ మహోత్సవం

### కేరళ సాంప్రదాయ పూజ పద్ధతిలో దివ్య పడిపూజ




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వారు గురువారం రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నవంబర్ 23 ఆదివారం కోనేరుసెంటర్ లో నిర్వహించే దివ్య మహా పడిపూజ మహోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కేరళ సాంప్రదాయ పద్ధతిలో దివ్య పడిపూజ.ఈ కార్యక్రమంలో నరసరావుపేటకు చెందిన కుమారస్వామి వారిచే భజన. ఈ కార్యక్రమంలో అయ్యప్పలు, భవానీలు, హిందూ బంధువులందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బాబా ప్రసాద్, దేసు వెంకట సుబ్రహ్మణ్యం, రామాంజనేయులు, కాంతారావు,గోపాలకృష్ణ, కాట్రగడ్డ రమేష్, వీర వెంకటేశ్వరరావు, కృష్ణ, నాగేంద్రరావు, వెంకట నాగేశ్వరరావు, నారాయణస్వామి, శివప్రసాద్, ఎల్వి ప్రసాద్, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరాడంబార నాయకుడు చంద్ర రాజేశ్వరరావు



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ నాయకులు కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు నిరాడంబార నాయకుడని సిపిఐ జాతీయ కార్యదర్శి కే. రామకృష్ణ పేర్కొన్నారు. చంద్ర రాజేశ్వరరావు పుట్టిన కృష్ణాజిల్లా చల్లపల్లి మండలం మంగళాపురం గ్రామాన్ని రామకృష్ణ సందర్శించారు. రాజేశ్వరరావు నివసించిన గృహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఉన్నత సంపన్న వర్గంలో పుట్టిన కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు తన యావదాస్తిని పేద ప్రజలకు ఖర్చు చేశారని అన్నారు. దున్నేవాడికే భూమి దక్కాలనే నినాదంతో చల్లపల్లి జమీందారులకు వ్యతిరేకంగా పోరాటం సాగించి పేదలకు భూములు పంచిన చరిత్ర చంద్ర రాజేశ్వరరావుదని గుర్తు చేసుకున్నారు. అంత సంపన్న కుటుంబంలో జన్మించిన రాజేశ్వరరావు ఇలాంటి ఇంట్లో నివసించడమంటే ఆయన నిరాడంబరానికి నిదర్శనమన్నారు. ఇంతటి మహానుభావుడు జన్మించిన ప్రదేశాన్ని సందర్శించడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. అనంతరం రైతు సంఘం సీనియర్ నాయకులు, సిపిఐ నేత, మంగళాపురం గ్రామ మాజీ సర్పంచ్ పరుచూరి శ్రీనివాసరావును సిపిఐ రామకృష్ణ పరామర్శించారు. ఆయన యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. దేశ, రాష్ట్ర రాజకీయాలపై చర్చించారు. రామకృష్ణ తో పాటు బుడ్డిగ జామిందర్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు ఉన్నారు.

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



**ఘంటసాల మేజర్ న్యూస్ :** ఘంటసాల గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం తో ముగిశాయి. ఏ ఎం సి చైర్మన్ తోట కనకదుర్గ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు విజ్ఞానం, క్రీడలు ఎంతో ముఖ్యమని తెలిపారు. ఘంటసాల వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ సత్యప్రియ లలిత మాట్లాడుతూ గ్రంథాలయాలను వినియోగించుకొని అనేకమంది ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని పేర్కొన్నారు. వ్యాసరచన, క్విజ్, చిత్రలేఖనం, క్రీడలు, తదితర పోటీల్లో విజేతలైన విద్యార్థులకు అతిథులు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను, బహుమతులు పంపిణీ చేశారు. మొదట యు.వి.ఆర్ గొర్రె పాటి స్కూల్ విద్యార్థులు నిర్వహించిన నృత్యాలు పలువురిని అలరించాయి. ఘంటసాల గ్రంథాలయ అధికారి ఎం శరత్ కుమార్ ను అతిథులు, ఉపాధ్యాయులు శాలువాలతో,ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు యార్ల శ్రీకాంత్, విశ్రాంత ఎంఈఓ పోతన వెంకటేశ్వరరావు, ఘంటసాల జడ్పీ పాఠశాల ఉపాధ్యాయులు నాగరాజు, జయప్రద, ప్రజ్ఞ, యు.వి.ఆర్ గొర్రెపాటి స్కూల్ అశ్విని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పులిగడ్డలో గ్రామసభలు




**అవనిగడ్డ మేజర్ న్యూస్:** గ్రామంలో చేపట్టవలసిన ఉపాధి హామీ పనుల వివరాలను తెలియజేయాలని సర్పంచ్ దాసరి విజయకుమార్ కోరారు. మండల పరిధిలోని పులిగడ్డ గ్రామపంచాయతీ లో ఎన్ ఆర్ జి ఎస్ గ్రామసభ సమావేశం గురువారం. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సర్పంచి మాట్లాడుతూ గ్రామంలో సమస్యలు ఏమైనా ఉన్న మా దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించే విధంగా చూస్తామని పేర్కొన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పరిచి ముందంజలో ఉంచాలని దానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. టెక్నికల్ అసిస్టెంట్ కోటేశ్వరరావు మాట్లాడుతూ వచ్చే సంవత్సరం పనులను గుర్తించి వాటిని గ్రామసభలో చదివి వివరించారు. ఇంకా ఏమైనా పనులు ఉంటే చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ కోటేశ్వరరావు, ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, వార్డ్ మెంబర్ మండలి విజయలక్ష్మి, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ కార్తీక వనసమారాధనకు విశేష స్పందన







**మోపిదేవి మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా మోపిదేవి మండలం వార్పు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నిర్వహించిన కార్తీక వనసమారాధన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.. అవనిగడ్డ నియోజకవర్గానికి చెందిన ఆరు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తెలుగుదేశం కుటుంబం నిర్వహిస్తున్న వనసమారాధనకు హాజరై ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకుంటూ సందడి చేశారు.. ఆదినుంచీ తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా నిలిచిన నియోజకవర్గం నుంచి తెలుగుదేశం కుటుంబ సభ్యులు ఆహ్వానించడంతో కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల నుంచి పార్టీ ముఖ్య నేతలు వనసమారాధనకు హాజరై నియోజకవర్గంలో పార్టీకి ఇంచార్జి లేనప్పటికీ తామంతా కార్యకర్తలకు అండగా ఉంటామని కార్యకర్తలకు భరోసా కల్పించారు..

**పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపిన ముఖ్య నేతలు..**

మోపిదేవి మండలం వార్పు గ్రామంలో గురువారం జరిగిన అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం కుటుంబం నిర్వహించిన వనసమాధానకు హాజరైన పార్టీ ముఖ్య నేతలు కార్యకర్తలకు భరోసా కల్పించారు.. ఇంచార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, మంత్రులు కొల్లు రవీంద్ర, కొలుసు పార్థసారధి, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెలే నక్కా ఆనందబాబు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ రావు, కొమ్మారెడ్డి పట్టాభి, అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, సీనియర్ నేత బొబ్బా గోవర్ధన్ తదితరులు వనసమారాధన కార్యక్రమంలో పాల్గొని నియోజకవర్గానికి ఇంచార్జి లేకపోయినా తాము కార్యకర్తలకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చి వారిలో ఉత్సాహాన్ని నింపారు.. వైసీపీ పాలనలో రాష్ట్రం అప్పులకుప్పగా మారినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లు ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తూ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను జోడు గుర్రాల్లా పరుగులెత్తిస్తున్నారని, వారికి రాష్ట్రంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్రంలో నరేంద్ర మోడీ శాయశక్తులా సహకారం అందిస్తున్నారని ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వక్తలు పేర్కొన్నారు..

**పోటెత్తిన కార్యకర్తలు..**

అవనిగడ్డ నియోజకవర్గం మోపిదేవి మండలం వార్పు గ్రామంలోని మామిడి తోటల్లో జరిగిన వనసమారాధన కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి కార్యకర్తలు పోటెత్తారు.. పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత జరుగుతున్న మొదటి వనసమారాధన కావడం, నియోజకవర్గంలో పార్టీకి దశ దిశ కల్పించే నేత లేకపోవడంతో ఇంత కాలం స్తబ్దుగా ఉన్న కార్యకర్తలు వనసమారాధన కార్యక్రమానికి భారీగా తరలి వచ్చి పార్టీ పట్ల తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు..

మంత్రుల రాక ఆలస్యం అయిన ప్పటికీ కార్యకర్తలు ఓపిగ్గా ఎదురు చూసి మూడు జిల్లాల నుంచి వచ్చిన ముఖ్య నేతల వద్ద తమ సాధకబాధకాలు చెప్పుకున్నారు.. పార్టీ కోసం తాము ఎలాటి స్వార్థం లేకుండా పని చేస్తామని, కార్యకర్తకు కష్టం వస్తే ముఖ్య నేతలు అండగా నిలవాలని పలువురు కార్యకర్తలు నేతలకు విజ్ఞప్తి చేశారు..

**ఆహుతులను సత్కరించిన నియోజకవర్గ తెలుగుదేశం కుటుంబం**

వాన సమారాధనకు విచ్చేసిన మంత్రులు ముఖ్య నేతలను అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం కుటుంబం ఘనంగా సన్మానించింది.. మంత్రులు వాసంశెట్టి సుభాష్, కొల్లు రవీంద్ర, కొలుసు పార్థసారథి, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్య నక్కా ఆనంద బాబు, ఎమ్మెల్సీ అశోక్ బాబు, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ రావు, కొమ్మారెడ్డి పట్టాభి లను పార్టీ నేతలు బొబ్బా గోవర్ధన్, కొల్లూరి వెంకటేశ్వరరావు, రావి నాగేశ్వరరావు, బండే శ్రీనివాసరావు, మండవ బాలవర్ది రావు, నరకుదిటి జనార్దనరావు తుమ్మల చౌదరి బాబు, విశ్వనాథపల్లి పాప, తదితరులు ఘనంగా సత్కరించారు..

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



**ఘంటసాల మేజర్ న్యూస్ :** ఘంటసాల గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. ఏ ఎంసి చైర్మన్ తోట కనకదుర్గ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు విజ్ఞానం, క్రీడలు ఎంతో ముఖ్యమని తెలిపారు. ఘంటసాల వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ సత్యప్రియ లలిత మాట్లాడుతూ గ్రంథాలయాలను వినియోగించుకొని అనేకమంది ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని పేర్కొన్నారు. వ్యాసరచన,క్విజ్, చిత్రలేఖనం, క్రీడలు, తదితర పోటీల్లో విజేతలైన విద్యార్థులకు అతిథులు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను, బహుమతులు పంపిణీ చేశారు. మొదట యు.వి.ఆర్ గొర్రెపాటి స్కూల్ విద్యార్థులు నిర్వహించిన నృత్యాలు పలువురిని అలరించాయి. ఘంటసాల గ్రంథాలయ అధికారి ఎం శరత్ కుమార్‌ను అతిథులు, ఉపాధ్యాయులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు యార్ల శ్రీకాంత్, విశ్రాంత ఎంఈఓ పోతన వెంకటేశ్వరరావు, జడ్పీ పాఠశాల ఉపాధ్యాయులు నాగరాజు, జయప్రద, ప్రజ్ఞ,యు.వి.ఆర్.గొర్రెపాటిస్కూల్ అశ్విని, విద్యార్థులు పాల్గొన్నారు.

## యాజమాన్య పద్ధతులపై శిక్షణ



**మొవ్వ మేజర్ న్యూస్ :** ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల శాస్త్రవేత్తల బృందం మండల పరిధిలోని కాజ గ్రామంలో మినుము పంటల సాగులో మేలైన సమగ్ర యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం చర్చా గోష్ఠి గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేవికే సమన్వయ కర్త డా. డి. సుధా రాణి మాట్లాడుతూ పంటల సాగులో అధిక మోతాదులో రసాయనాలు వినియోగిస్తున్నారని, సాగు ఖర్చు అధికంగా మారి నికర ఆదాయం తగ్గుతుందని, రసాయనేతర పద్ధతులు అవలంభించి అవశేష రహిత పంట ఉత్పత్తులు పొందాలని తెలియచేశారు. మినుము పంటలో విత్తనాల ఎంపిక, విత్తన శుద్ధి, వైరస్ తెగుళ్ల సమగ్ర యాజమాన్యం, కాండం గజ్జి యాజమాన్యం మొదలగు అంశాల పైన రైతులకు కల్పించారు. తదుపరి మినుములో రైజోబియంతో విత్తన శుద్ధి, బీజామృతం తయారీ విధానాన్ని పాటించాల్సిన మెళకువలను గురించి నైపుణ్యత ప్రదర్శన ద్వారా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్త రేవతి, బాపట్ల వ్యవసాయ కళాశాల విదార్థినులు, గ్రామ ఆదర్శ రైతులు పాల్గొన్నారు.

# తానా ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్ :** వ్యవసాయంపై ఆధారపడిన రైతులకు,విద్యార్థుల విద్యాభివృద్ధికి, క్రీడాభివృద్ధికి తానా ఫౌండేషన్ ద్వారా ప్రవాసాంధ్రులు అందిస్తున్న విస్తృత సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో తానా(తెలుగుఅసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా) ఫౌండేషన్ ఆధ్వర్యంలో తానా అధికార ప్రతినిధి కలపాల రాజాబాబు పర్యవేక్షణలో రూ.25లక్షల వ్యయం గల ఉపకరణాలను మంత్రి వాసంశెట్టి సుభాష్, కలెక్టర్ డి.కె. బాలాజీతో కలిసి రైతులకు, విద్యార్థులకు, వృద్ధులకు అందజేశారు. వీరవల్లి చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన రైతులకు స్పేయర్లు, టార్పాలిన్లతో పాటు పొలంలో పని చేసేందుకు వీలుగా సేఫ్టీకిట్లను అందజేశారు. 100మంది వృద్ధులకు దుప్పట్లు, 23 మంది విద్యార్థులకు స్కాలర్షిప్లు, క్రీడాపరికరాలు అందజేశారు. వీరవల్లి రైల్వేగేటు వద్ద ఏర్పాటు చేసిన బోరును ప్రారంభించారు. జన్మభూమిని మర్చిపోకుండా తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి, లావు శ్రీనివాస రావుతో కలిసి కార్యదర్శి కసుకుర్తి రాజా గ్రామాభివృద్ధితో పాటు వివిధ వర్గాలకు సేవలందిచడం అభినందనీయమన్నారు. రైతులు ఆర్థికాభివృద్ధి సాధించేలా ఉద్యానవన పంటలు, ప్రకృతి వ్యవసాయం చేసేలా పోత్సహించేందుకు తనవంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. ఆర్సీకేల్లో ధాన్యం కొనుగోలు ప్రారంభమైందని, గతంలో కంటే 20శాతం అధికంగా ఇప్పటికే కొనుగోలు చేయడం జరిగిందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ బాలాజీ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు, టీడీపీ నాయకులు గుండపనేని ఉమావరప్రసాద్, సర్పంచ్ పిల్లా అనిత, ఉపసర్పంచ్ లంక అజయ్కుమార్, ఎంపీటీసీ అమృతపల్లి సూర్యనారాయణ, తెలుగుయువత జిల్లా అధికార ప్రతినిధి మండాది రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.



# బ్రాహ్మణుల అభివృద్ధి, సంక్షేమం మంత్రి కొల్లు రవీంద్రతోనే సాధ్యం

## బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పి. వి. ఫణి కుమార్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కార్తీక మాసం చివరి రోజు సందర్భంగా పరాసుపేటలో బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం నిర్వహించి, ప్రముఖ దేవాలయమైన వేణుగోపాల్ స్వామి గుడి చైర్మన్ గా, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం నగర ఉపాధ్యక్షుడిగా నియమింపబడిన వేమూరి సాయిలను, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్, మచిలీపట్నం బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు, ఏ ఆర్ కె మూర్తిలు వారిని అభినందించి, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ. మంత్రి కొల్లు రవీంద్ర తోనే బ్రాహ్మణుల అభివృద్ధి, సంక్షేమం సాధ్యం అనటానికి నిదర్శనం ప్రతి ఎండోమెంట్ దేవాలయంలోనూ అర్చకుడితోపాటు,ఒక బ్రాహ్మణుడిని కమిటీ లోనికి తీసుకోవడం నిదర్శనం అన్నారు. అలాగే ప్రముఖ దేవాలయమైన వేణుగోపాలస్వామి దేవస్థానానికి మచిలీపట్నంలో చైర్మన్ పదవి ఇచ్చి గౌరవించారని, మార్కెట్ యార్డులో ఒక డైరెక్టర్ పదవి ఇచ్చారని, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ లో రాష్ట్ర డైరెక్టర్ పదవి తనకు ఇప్పించి రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు తెచ్చారు అన్నారు. అలాగే మచిలీపట్నం నగర తెలుగుదేశం పార్టీలో ఒక బ్రాహ్మణుడికి ఉపాధ్యక్ష పదవి ఇచ్చి కూడా గుర్తింపు ఇచ్చిన మహోన్నతమైన వ్యక్తి మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలసౌరి, ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావు ల సహకారంతో మచిలీపట్నంలో కుల మతాలకు అతీతంగా అందరికీ ఉపయోగపడే విధంగా పట్టాభి స్మారక భవనాన్ని నిర్మించి ఆ భవనం ద్వారా నిరుద్యోగ యువతకు వివిధ రకాల శిక్షణలు ఇప్పించి వారి ఆర్థిక అభివృద్ధికి ఆ భవనం తోడ్పాటు అందించేలా కచ్చితంగా చేస్తాము అన్నారు. బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు, ఏ ఆర్ కె మూర్తి మాట్లాడుతూ. హిందూ ధర్మ పరిరక్షణలో భాగంగా రామాయణం, భారతం, భాగవతం వంటి గ్రంథాలు నేటి భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం అందరిపై ఉందని, అందులో భాగంగా బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ముందుకు వచ్చి మన గ్రంధాల విశిష్టతను భావితరాలకు తెలియజేసేలా కృషి చేయాలని, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు, కానుకొలను ఫణి కిరణ్ శర్మ, ఎం. సుబ్రహ్మణ్యం, కావూరి రాధాకృష్ణమూర్తి, పి ఎస్ ఎస్ ఆర్ శర్మ, జి ఎస్ ఎస్ ఆర్ శర్మ, వడ్లమన్నాటి మారుతి దివాకర్, జే ఎస్ ఆర్ మూర్తి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్, చోడవరపు లక్ష్మీ ప్రసన్న, ప్రముఖ న్యాయవాది, సర్వా లలిత కుమారి లతోపాటుగా సన్మాన గ్రహీతలు, వేణుగోపాల స్వామి దేవాలయం ఆలయ చైర్మన్, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, మచిలీపట్నం నగర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు, వేమూరి సాయి తదితరులు పాల్గొన్నారు.

# శివనామ స్మరణతో ప్రతిధ్వనించిన కృష్ణానది తీర ప్రాంతం





**నాగాయలంక నవంబర్ 20 మేజర్ న్యూస్ :** నాగాయలంక గ్రామంలో పవిత్ర కృష్ణ అన్నది తీరాన కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సన్నిధిలో నదీ గర్భంలో ప్రతిష్టించిన లింగేశ్వర స్వామివారికి భక్తిశ్రద్ధలతో అఖండ దీపారాధనతో విభూది రేఖలతో పసుపు కుంకుమలతో పరిమళ మంత్రపుష్పాలతో పురోహితుల మంత్రోచ్చారణముల మధ్య కృష్ణానది గర్భములో ప్రతిష్టించబడిన రామాలింగేశ్వర స్వామిగా నామకరణము గా లింగా కరుణకి అత్యంత భక్తి శ్రద్ధలతో మీరు ముట్లు కొలిపే కాంతులతో చుట్టుపక్కల ప్రాంత ప్రజలతో భక్తి పారవస్యముతో అభిషేక కార్యక్రమంలో కార్తీక మాసం ఆఖరి దినము రోజున అఖండ దీపారాధన తో కైలాస పర్వతంలో ఉన్న శివపార్వతులకు దిగువచ్చు విధముగా స్వామివారికి పూజా కార్యక్రమాలు, లింగేశ్వర స్వామి వారికి నిత్య అభిషేకాలు, హరతులు అఖండజ్యోతి పంచహరతులు ఏకహరతులు దూప దీప నైవేద్యములు బస్మాభిషేకము విభూది అబిషేకము జలాభిషేకము పుష్పాభిషేకము వివిధ రకాలపండ్ల రసము,అభిషేకము రుద్రాక్ష మాల అలంకారములు జరిగినవి. తదానంతరం కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు ప్రసాద పంపిణీ కార్యక్రమం ఉబయ దాతల సహాయ సహకారములతో చేయించినారు. ఈ కార్యక్రమము ప్రముఖ పురోహితులు సాయి ఆధ్వర్యంలో వారి బృందముచే కార్తీక మాస మహోత్సవాలు, శివన్నామస్మరణతో ఓం నమశ్శివాయ హర హర మహాదేవ శంభో శంకర పరమేశ్వరుని ప్రీతిపాత్రమైన లింగాష్టకము పారాయణముతో పుణ్యస్నానాలు చేసిన దంపతులను పీటల పైన కూర్చోబెట్టి పూజా కార్యక్రమాలు చేయించినారు. ఈ కార్యక్రమానికి చూసి తరించుటకు పూజా కార్యక్రమాలు నిర్వహించుటకు స్వామివారిని దర్శించుటకు వచ్చిన భక్తులకు ఉభయ దాతల సహాయ సహకారములతో ప్రసాద వితరణచేసినారు. భక్తులకు తీర్థప్రసాదాలు ప్రతి దినము అందించి యున్నారు.

# అంతర్ రాష్ట్ర మోటార్ సైకిల్ దొంగ అరెస్ట్

## కేసు వివరాలు ప్రకటించిన జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు



**పామర్రు మేజర్ న్యూస్ :** అంతర్ రాష్ట్ర మోటర్ బైక్‌ల దొంగను పామర్రు పోలీసులు పట్టుకుని అతను వద్దనుండి 45 ద్విచక్ర వాహనాలను రికవరీ చేసారు. ఇందుకు సంబంధించి కృష్ణాజిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు గురువారం పామర్రు పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. పామర్రు మండలం జుజ్జువరం గ్రామానికి చెందిన కోట్ల భాస్కర్ రెడ్డిని అరెస్టు చేసి అతని వద్ద నుండి 22.50 లక్షల రూపాయల విలువ కలిగిన 45 ద్విచక్ర వాహనాలు రికవరీ చేసినట్లు తెలిపారు. మద్యంకు బానిస అయిన భాస్కర్ రెడ్డి మోటార్ సైకిళ్ళ దొంగతనానికి అలవాటు పడినట్లు తెలిపారు. దొంగిలించిన మోటార్ సైకిళ్ళను 2వేలు, 3వేల రూపాయల అప్పు కోసం తాకట్టు పెట్టేవాడని చెప్పారు. అప్పు తీసుకున్న డబ్బు అయిపోయిన వెంటనే మరొక వాహనాన్ని దొంగిలించి తిరిగి తాకట్టు పెట్టేవాడని, ఎక్కువగా హీరో బైక్ లే టార్గెట్ చేస్తూ అత్యధికంగా గ్లామర్ వాహనాలను చోరీ చేశాడన్నారు. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల పరిధిలో 8 పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ చోరీలకు పాల్పడినట్లు తెలిపారు. దొంగిలించిన 45 వాహనాలలో తాము ఇప్పటివరకు 26 వాహనాలను గుర్తించామని మిగిలిన 19 వాహనాలు గుర్తించాల్సి ఉందన్నారు. పామర్రు పోలీస్ స్టేషన్ పరిధిలో 8, గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు, టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 8, మచిలీపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు, మచిలీపట్నం ఆర్ పేట, చిలకలపూడి, ఉయ్యూరు టౌన్ పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఒక్కొక్కటి వంతున, మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకటి చొప్పున వాహనాలను గుర్తించామన్నారు. మిగిలిన 19 వాహనాలను గుర్తించే పనిలో ఉన్నామని తెలిపారు. వీటిలో పలు వాహనాలకు నెంబర్ ప్లేట్లు కూడా లేవని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన పామర్రు పోలీసులను అభినందించారు. తొలుత స్టేషన్ వద్ద ఉంచిన రికవరీ చేసిన వాహనాలను ఆయన పరిశీలించారు. ఈ కేసులో ప్రత్యేక చొరవ చూపి నిందితుడిని అరెస్ట్ చేయడంతో పాటు పెద్ద సంఖ్యలో వాహనాలను రికవరీ చేయడం పట్ల సీఐ వి.శుభాకర్, ఎస్సైలు వి.రాజేంద్రప్రసాద్, ఎల్.సత్యకళ, ఏఎస్ఐ అన్సారి, హెడ్ కానిస్టేబుళ్లు శివకుమార్, శివయ్య, భోగేశ్వరరావు, కానిస్టేబుళ్లు ఏడుకొండలు, షరీఫ్, హనుమంతు, ప్రహ్లాద్, డి.శ్రీనివాస్, ఉమాశంకర్, హోంగార్డులు శ్రీనివాసరావు, రెహమాన్, జుజ్జువరం సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శి ధనలత లను అభినందించి వారికి రివార్డులను జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అందజేశారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు అగినపర్రు విద్యార్థిని ఎంపిక




**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అగినపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని పిట్టా చంద్రకళ అండర్- 17 స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొబ్బా శ్రీనివాసరావు తెలిపారు. కర్నూలు లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మున్సిపల్ హైస్కూల్ లో ఈనెల 21 నుండి 23వ తేదీ వరకు జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో కృష్ణాజిల్లా జట్టు తరపున ఈ క్రీడాకారిణి పాల్గొంటుందని ఆయన చెప్పారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు గురువారం తరలి వెళ్లిన క్రీడాకారిణి చంద్రకళను, ఆమెకు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు వేముల వెంకటేశ్వరరావును ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావుతో పాటు విద్యా కమిటీ చైర్మన్ కొల్లూరు ధనలక్ష్మి, విద్యార్థులకు క్రీడా దుస్తులు బహుకరించిన బొబ్బా ప్రకాష్, పాఠశాల విద్యా కుటుంబం, పలువురు గ్రామస్తులు అభినందించారు.

## కూచిపూడి ఎస్ఐగా శిరీష



**మొవ్వ మేజర్ న్యూస్:** కూచిపూడి పోలీస్ స్టేషన్ ఎస్ఐగా పి. శిరీష గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్ఐ శిరీష కోడూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐగా పనిచేస్తూ జిల్లా ఎస్పీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల సాధారణ బదిలీల్లో భాగంగా కూచిపూడి పోలీస్ స్టేషన్ కి బదిలీ అయ్యారు. ఇప్పటివరకు కూచిపూడి పోలీస్ స్టేషన్ ఎస్ఐగా పనిచేసిన కే.ఎన్.విశ్వనాథ్ జిల్లా ఎస్పీ కార్యాలయానికి బదిలీ అయ్యారు. కూచిపూడి పోలీస్ స్టేషన్ ఎస్.ఐగా బాధ్యతలు స్వీకరించిన శిరీష మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేదిలేదన్నారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే ఎంతటి వారిపైనైనా కఠిన చర్యలు తీసుకుంటామని శిరీష హెచ్చరించారు.

## బిల్ కలెక్టర్‌లకు పదోన్నతులు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బుధవారం కలెక్టరేట్ లోని చాంబర్‌లో ఉమ్మడి కృష్ణాజిల్లాలో పలు మండలాలకు చెందిన 8 మంది బిల్ కలెక్టర్లకు జూనియర్ అసిస్టెంట్లుగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పదోన్నతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి జే అరుణ, జిల్లా పంచాయతీ కార్యాలయ పరిపాలన అధికారి సీతారామయ్య, సీనియర్ అసిస్టెంట్ బాలాజీ,తదితరులు పాల్గొన్నారు

## పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా శ్రీనివాసరావు పదోన్నతి



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** గుంటూరు డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అనిమల్ హస్బెండరీగా పదోన్నతి పొందిన డాక్టర్ తన్నీరు శ్రీనివాసరావుని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన ఇబ్రహీంపట్నం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వి నరేంద్ర గురువారం గుంటూరులోని వారి కార్యాలయములో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించడమైనది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని పట్ల అంకితభావంతో పనిచేస్తూ అంచలంచెలుగా ఎదిగి నేడు ఈ స్థాయికి రావటం ఎంతో సంతోషదాయకమని వీరు ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అలంకరించి ఉన్నత స్థాయికి చేరాలని ఆశించటమైనది. ఈ సందర్భంగా వారిని శాలువా, పుష్పమాలతో అలంకరించి వారికి అభినందనలు తెలియజేయటం జరిగింది.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ టౌన్, నందిగామ రూరల్, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999